క్లుప్తంగా

పోషకాహారంతో ఆరోగ్యం

సీడీపీఓ మెహర్ ఉన్నీసా బేగం



అవగాహన కల్పిస్తున్న మెహర్ ఉన్నీసా బేగం

దోమ : గర్భిణీలు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సీడీపీఓ మెహర్ ఉన్నీసా బేగం సూచించారు. గురువారం మండలంలోని గుండాల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవాల వేడుకను అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఇందిరాతో కలిసి నిర్వహించారు. కార్యక్రమానికి గర్భిణులు, బాలింతలు హాజరై సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాస చేసి గాజులు, పూలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పోషణ మహోత్సవాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, మంజుల, ఏఎన్ఎం, ఆశవర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకలు పంపిణీ



పలకలు, ప్లేట్లను పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు

పరిగి: మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు సాయిబాబ గురువారం పలకలు, ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి తాను ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ప్రతి విద్యార్థి మంచి విద్యను అభ్యసించాలనే ఉద్దేశంతో విద్యార్థుల అవసరాలను తీర్చుతున్నామన్నారు. ప్రతి విద్యార్థిని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌సీ సిబ్బంది శ్రీశైలం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మసకబారిన తెల్ల బంగారం



ఇందనూర్‌లో దెబ్బతిన్న పత్తి పంట

కొడంగల్ : మండలంలోని పలు గ్రామాల్లో పత్తి పంట మసక బారింది. గతవారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పత్తి రైతు కుదేలయ్యాడు. ఇందనూర్ గ్రామానికి చెందిన అశోక్ అనే రైతు నాలుగు ఎకరాల్లో పత్తి సాగు చేశాడు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి చేనులో నీరు నిలిచింది. దీంతో మొక్కలు రంగు మారి కుళ్లిపోయాయి. పంట సాగుకు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేలా లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

బీఆర్ఎస్ నేత అరెస్టు సరికాదు

బొంరాస్‌పేట: బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ సోషల్ మీడియా ఇన్‌చార్జి దిలీప్‌ను అక్రమంగా అరెస్టు చేయడం తగదని కొడంగల్ బీఆర్ఎస్ పార్టీ సభ్యుడు నెహ్రూనాయక్ గురువారం ఖండించారు. ప్రజాస్వామ్యంలో అన్ని రాజకీయ పార్టీలు సోషల్ మీడియాను వినియోగించుకుంటున్నారు. అధికార అహంతో దిలీప్‌ను అరెస్టు చేయడం తగదన్నారు. ఇలాంటి దుశ్చర్య మంచిది కాదని మండిపడ్డారు.

జోరుగా సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో నాయకులు

యాలాల: యువజన కాంగ్రెస్ సభ్యత్వ నమోదు మండలంలో జోరుగా సాగుతోంది. మండల అధ్యక్ష అభ్యర్థి అగ్గనూరు వీరేశం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి దేవనూరు గ్రామంలో సభ్యత్వ నమోదును నిర్వహించారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదును ఉద్యమంలా చేపడున్నామని చెప్పారు. పార్టీ బలోపేతానికి యువజన కాంగ్రెస్ నాయకులే కీలకమన్నారు. కార్యక్రమంలో దేవనూరు యువజన కాంగ్రెస్ నాయకులు ఖాసీం, పరమేశ్, వీరేశం, ప్రశాంత్ కుమార్, నవీన్‌కుమార్, కేఎన్ఎస్, రఫిక్, ప్రేమ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

నవాబుపేట : మండలంలోని కుమ్మరిగూడ గ్రామానికి చెందిన గొల్ల అంజమ్మ ఇల్లు బుధవారం రాత్రి కూలిపోయింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అంజమ్మ బండల ఇల్లు గోడలు పూర్తిగా నాని కూలిపోయింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు, గ్రామస్తులు కోరారు.



కుల్కచర్ల : కేజీబీవీలో..



తాండూరు టౌన్ : గాంధీనగర్ పాఠశాలలో..



తాండూరుటౌన్ : అంగన్‌వాడీ టీచర్ రాధను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు



కొడంగల్ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

ఆచార్య దేవోభవ!

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో వేడుకలు నిర్వహించుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువా, పూల మొక్కలు మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులు అధ్యాపకుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



దుద్యాల్ : హస్నాబాద్ ప్రాథమిక పాఠశాలలో



బొంరాస్‌పేట: చౌదర్‌పల్లి ఉన్నత పాఠశాలలో..



తాండూరు టౌన్ : గురుకుల కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



దోమ: జూనియర్ కళాశాలలో..



బొంరాస్‌పేట: అంగన్‌వాడీ కేంద్రంలో..



శ్రీక్రిష్ణవేణి పాఠశాలలో పాఠాలు బోధిస్తూ...



దారూరు: సర్వేపల్లి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



యాలాల కాగ్నాబ్రిడ్జి ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

యాలాల: వినాయక చవితి సందర్భంగా నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం తాండూరు హిందూ ఉత్సవ సమితి నాయకులు, యాలాల మండల నాయకులతో కలిసి కోకట్ కాగ్నానది ప్రాంతాన్ని పరిశీలించారు. కాగ్నాబ్రిడ్జిపై నుంచి వినాయక నిమజ్జనానికి సంబంధించి కావాల్సిన చర్యలను తీసుకోవాలన్నారు. తాండూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి కాగ్నానది వద్ద నిమజ్జనానికి తరలి వచ్చే భక్తులకు తాగునీరు, వైద్య సదుపాయం లాంటివి అందుబాటులో ఉంచాలన్నారు. కాగ్నాబ్రిడ్జిపై ఇరువైపులా బారికేడ్లు, హైమాస్ట్ లైట్లు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు ఉండేలా ఇప్పటి నుంచే ప్రణాళికబద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పటోళ్ల నర్సింహులు, సొసైటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కోకట్ మాజీ ఎంపీటీసీ పురుషోత్తంరావు, మాజీ జెడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ ఉన్నారు.

వార్డుల వారీగా ఓటరు జాబితా

ఎంపీడీఓ విశ్వప్రసాద్



ఓటరు జాబితాను నమోదు చేయిస్తున్న ఎంపీడీఓ

తాండూరు రూరల్: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటరు జాబితాను తయారు చేశామని తాండూరు ఎంపీడీఓ విశ్వప్రసాద్ అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఓటరు జాబితాను ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాండూరు మండలంలో 45,471 ఓటర్లు ఉన్నారన్నారు. 33 గ్రామ పంచాయతీల్లో 292 వార్డులు ఉన్నాయి. గ్రామాల్లోని ఒకే కుటుంబంలో ఉన్న ఓటర్లను ఒకే వార్డుల్లో ఓట్లు వచ్చేలా ముసాయిదా తయారు చేసి జిల్లా పంచాయతీ అధికారికి పంపించామన్నారు. ఓటరు జాబితాలో వార్డుల్లో పేర్లు లేకపోతే ఈ నెల 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఎంపీడీఓ కార్యాలయం వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 26న రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఆ తర్వాత 28వ తేదీ అన్నీ గ్రామ పంచాయతీల్లో నోటీసు బోర్డుల్లో ఓటరు జాబితాను ప్రదర్శిస్తామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీఓ ఆనంద్ కుమార్ ఉన్నారు.

గ్యారంటీలు మరిచి.. 'హైడ్రా'మా!

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సందల్‌రాజుగౌడ్

తాండూరు: ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తోందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సందల్ రాజుగౌడ్ విమర్శించారు. గురువారం వారు బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఐదేళ్ల పదవి కాలంలో నియోజవకర్గానికి రూ.2,800 కోట్ల నిధులను తీసుకొచ్చారన్నారు. ప్రధానంగా తాండూరు మున్సిపాలిటీలోని ప్రతి వార్డుకు రూ.1 కోటి, గ్రామ పంచాయతీలకు రూ.50 లక్షలు చొప్పున కేటాయించి, స్థానిక నాయకులచే అభివృద్ధి పనులు చేశారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు ఇంకా బిల్లులు రాలేదన్నారు. త్వరలోనే మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద మాజీ సర్పంచ్‌లతో ధర్నా చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, రవీందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ నరేందర్‌గౌడ్, నాయకులు నర్సింహులు, శ్రీనివాసచారి, వెంకట్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

పీహెచ్‌సీ వద్ద రోగుల ఆందోళన



రోగులకు నచ్చజెప్పుతున్న ఏఎన్ఎం

ధారూరు: ధారూరు, నాగసమందర్ గ్రామాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు లేక గురువారం రోగులు ఆందోళన వ్యక్తం చేశారు. నాగసమందర్ పీహెచ్‌సీ డాక్టర్ ఉన్నా మూడు రోజుల నుంచి ఆస్పత్రికి రావడం లేదని వాపోయారు. దీంతో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ వరద మల్లికార్జున్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. జిల్లా వైద్యాధికారిని సెల్‌ఫోన్‌లో సంప్రదించగా ఆయన స్పందించకపోవడంతో స్టేట్ హెల్త్ డైరెక్టర్ రవీంద్రనాయక్‌కు ఫిర్యాదు చేశారు. ధారూరు పీహెచ్‌సీకి డాక్టర్, హెచ్ఈఓ, ఎఫ్ఎన్ఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, డిప్యూటేషన్‌పై వచ్చిన స్టాఫ్‌నర్స్ వెళ్లిపోయిందని పేర్కొన్నారు. నాగసమందర్ పీహెచ్‌సీకి రెగ్యులర్‌గా డాక్టర్ వచ్చేలా చూడాలని స్టాఫ్‌నర్స్‌ను నియమించాలని కోరారు. వెంటనే స్పందించి నాగసమందర్ పీహెచ్‌సీకి జిల్లా ఉప వైద్యాధికారి జీవరాజ్‌ను పంపించారు. ఆస్పత్రి పరిస్థితిని గమనించి స్టాఫ్‌నర్స్‌ను పంపిస్తామని, డాక్టర్ రెగ్యులర్‌గా వచ్చేలా చూస్తామన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

తాండూరు టౌన్ : తాండూరు కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడిగా సంగమేశ్వర్ చారి ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ చారి, ప్రధాన కార్యదర్శిగా రాములు చారి, కోశాధికారిగా కాలప్పచారి, కార్యదర్శులుగా నరేందర్‌చారి, కార్యవర్గ సభ్యుడిగా నగేష్‌చారి, కరీం, మోయిన్, శేఖర్ చారి, సత్యనారాయణ చారి, రహీమ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సంగమేశ్వర్ చారి మాట్లాడుతూ.. అసోసియేషన్ బలోపేతానికి, కార్పెంటర్ల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్పెంటర్లు పాండురంగా చారి, పులేందర్ చారి, ఇర్షాద్, ఆంజనేయులుచారి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కుల్కచర్ల: మండలంలోని తిర్మలాపూర్ గ్రామ పరిధిలో చౌదర్‌పల్లి లక్ష్మమ్మ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సోదరుడు, ఆర్‌బీఎల్ కంపెనీ సీఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో కుల్కచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ మొగులయ్య, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు వెంకటరత్నం, ఉపాధ్యక్షుడు ఏ. రాములు నాయకులు రాంచంద్రయ్య, నర్సింలు, రమేశ్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

పంట నష్టాన్ని అంచనా వేస్తున్నాం..

ఇన్‌చార్జి ఏఓ శ్రీకాంత్



దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలిస్తున్న శ్రీకాంత్

బంట్వారం: వర్షాలకు దెబ్బతిన్న పంటలను అంచనా వేస్తున్నామని ఇన్‌చార్జి ఏఓ శ్రీకాంత్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని సల్బత్తాపూర్‌లో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. పంట నష్టం అంచనా రూపొందించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు. వాగుల సమీపంలోని పంటలు ఎక్కువగా దెబ్బతిన్నట్లు గుర్తించామని చెప్పారు. కార్యక్రమంలో ఏఈఓలు మహేశ్, ప్రశాంత్, మచ్చేందర్, అశ్విని, రైతులు పాల్గొన్నారు.

పంటపొలాల్లో నిలిచిన నీటిని తొలగించాలి



పంటలను పరిశీలిస్తున్న ఏఓ

అనంతగిరి: మండలంలోని ఆయా గ్రామాల్లో దెబ్బతిన్న పంటల సమాచారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని మండల వ్యవసాయాధికారి జ్యోతి అన్నారు. ఈ మేరకు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ .. మండలంలో ఎక్కువగా పత్తి, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయన్నారు. ముందుగా రైతులు పంటపొలాల్లో నిలిచిన నీటిని తొలగించాలని సూచించారు. అనంతరం పలు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఏమైనా సందేహాలుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రుణమాఫీ విషయంలో ప్రస్తుతం గ్రామాల్లో రేషన్ కార్డులేని వారి వివరాలను కుటుంబసభ్యుల నిర్ధారణలో భాగంగా పోర్టల్‌లో నమోదు చేస్తున్నామన్నారు. ఆమె వెంట ఏఈఓ ఫరీన్ తదితరులు ఉన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం ఆగదు

సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్రాములు

తాండూరు టౌన్ : కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం ఆగదని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్ వెంకట్రాములు అన్నారు. గురువారం నిర్వహించిన సీపీఎం 3వ మహాసభ ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తాండూరులో ఏళ్ల తరబడి వెంటాడుతున్న కాలుష్య భూతాన్ని తరిమేయడంలో పాలకవర్గం విఫలమైందన్నారు. పంటలకు గిట్టుబాటు ధర, కార్మికులకు కనీస వేతనం , పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయకుండా ప్రజావ్యతిరేక పాలనను కొనసాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంతర పోరాటం చేస్తామన్నారు. అక్టోబర్ 8 ,9 తేదీల్లో సీపీఎం 3వ మహాసభను తాండూరులో నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మహిపాల్, కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య, బుగ్గప్ప, చంద్రయ్య, సతీశ్, సుదర్శన్, మంగమ్మ, అనసూయ, దశరథ పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

బీజేపీ నాయకురాలు యాస్కి శిరీష



నిరసన వ్యక్తం చేస్తున్న నేతలు

అనంతగిరి: అదిలాబాద్ జిల్లా జైనూర్‌లో ఓ గిరిజన మహిళపై అఘాయిత్యం, హత్యాయత్నానికి పాల్పడిన దుండగుడిన్ని కఠినంగా శిక్షించాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు యాస్కి శిరీష డిమాండ్ చేశారు. గురువారం వికారాబాద్‌లో మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ చౌరస్తాలో ఈ ఘటనను నిరసిస్తూ నిరసన చేపట్టారు. ఆమె మాట్లాడుతూ.. గిరిజన మహిళపై అత్యాచారం చేసి హత్యాయత్నం చేయడంతో చనిపోయిందని దుండగుడు పారిపోయాడన్నారు. ప్రభుత్వం ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా కఠిన చర్యలు తీసుకోవాల న్నారు.కార్యక్రమంలో బీజేపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు నరోత్తంరెడ్డి, ఉపాధ్యక్షు రాలు సుచరితారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, శ్రీకాంత్, అమర్, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు చరణ్‌రెడ్డి, గిరిజన మోర్చా అధ్యక్షుడు గోవిందనాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకురాలు పుష్ప పాల్గొన్నారు.

శాంతియుత వేడుకలకు సహకరించండి

సర్కిల్ సీఐ నవీన్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ

నవాబుపేట: వినాయక ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని మోమిన్‌పేట సర్కిల్ సీఐ నవీన్ కుమార్ తెలిపారు, గురువారం మండల కేంద్రంలో పీస్ మీటింగ్ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండపాల కోసం ముందస్తుగా పర్మిషన్ తీసుకోవాలన్నారు. నిమజ్జనాల సమ యంలో ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా శాంతియుతంగా వ్యవహరించాలన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ జయరాం,ఎంపీడీఓ అనురాధ, ఎస్సై అరుణకుమార్, పోలీసులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలి

మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న మహేశ్‌రెడ్డి

పరిగి: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే ప్రతిష్ఠించి పూజించాలని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో పూడూర్ మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు మేఘమాల ప్రభాకర్‌గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేయడం ఎంతో సంతోషందగ్గ విషయమన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయకులను ప్రతిష్ఠించి, నిమజ్జనం తరువాత జల కాలుష్యం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో పూడూర్ మాజీ జెడ్పీటీసీ మేఘమాల, సీనియర్ నాయకులు ప్రభాకర్‌గుప్తా, ప్రవీణ్‌రెడ్డి, సురేందర్ నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శ ఉపాధ్యాయ దంపతులకు వందనం



దుద్యాల్ : నేటికాలంలో ప్రభుత్వం ఉద్యోగం ఉందంటే చాలు, వారి పిల్లలను ప్రైవేట్, కార్పొరేట్, ఇంటర్నేషనల్ వంటి పెద్ద పెద్ద విద్య సంస్థల్లో చదివించడం చాలానే చూస్తున్నాం. కానీ భార్యాభర్తలు ప్రభుత్వ ఉపాధ్యాయులు వారికి ఇద్దరు సంతానం. వారిని తాము పని చేసే ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తూ.. ఆదర్శ ఉపాధ్యాయ దంపతులుగా నిలిచారు. కొడంగల్ మండలం పర్సాపూర్ గ్రామానికి చెందిన చాకలి శ్రీనివాస్ ఆయన భార్య సరస్వతి ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు. వీరికి ఇద్దరు కుమారులు.శ్రీనివాస్ నాజుఖాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తుండగా, ఆయన భార్య సరస్వతి పూడూర్ మండలం చెన్‌గోముల్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయరాలిగా పని చేస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండి, పిల్లలను ప్ర భుత్వ పాఠశాలలో చదివిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.